సంగారెడ్డి
నమస్తే తెలంగాణ
శుక్రవారం 20 జూన్ 2025
FRIDAY, JUNE 20, 2025

# నావిగేషన్ వ్యవస్థలో ఆవిష్కరణలకు ముందడుగు

## టిహాన్-ఐఐటీహెచ్, మిత్సుబిషిల మధ్య ఒప్పందం



పాల్గొన్న ఐఐటీహెచ్ డైరెక్టర్ బీఎస్ మూర్తి, జపాన్ ప్రతినిధులు

కంది, జూన్ 19: నావిగేషన్ రంగంలో పరిశోధనలు, అభివృద్ధిలో సహకారం పొం దేందుకు టిహాన్-ఐఐటీ హైదరాబాద్, మిత్సుబిషిలోని అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ (ఆర్అండ్‌డీ) సెంటర్ మధ్య గురువారం అవగాహన ఒప్పందం జరిగినట్లు ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్ మూర్తి తెలిపారు. ఈ భాగసాస్వామ్యం స్వయంప్రతిపత్త నావిగేషన్ వ్యవస్థల రంగంలో నూతన ఆవిష్కరణలు, పర్యావరణ వ్యవస్థ, నైపుణ్య అభివృద్ధి, వ్యవస్థాపక కార్యకలాపాలకు మద్దతుగా ఉంటుందన్నారు. నూతన సాంకేతికతను కనుగొనడం, అభివృద్ధి చేయడమే ల క్ష్యంగా ఐఐటీహెచ్ ముందుకెళ్తుందని వెల్లడించారు. దేశ అభివృద్ధికి ఈ ఒప్పందం ఎం తో దోహదపడుతుందన్నారు. మిత్సుబిషి ఎలక్ట్రిక్ కార్పొరేషన్ జీఎం నోబుతోషి మాట్లాడుతూ ప్రస్తు తం డ్రోన్, ఆటోమోటివ్ పరిశ్రమలకు టిహా న్ దృష్టి సారించడం చాలా ముఖ్యమైన అంశమన్నారు. ప్రపంచవ్యాప్తం గా స్వయంప్రతిపత్తి వాహనాలపై చర్చ జరుగుతుందన్నారు. సమాజ భవిష్యత్‌కు దోహదపడేలా తమ నైపుణ్యం, సాంకేతిక బలంతో టిహాన్‌తో ఒప్పందం జరగడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఉమ్మడి పరిశోధనలతో సమర్థవంతమైన సామాజిక వ్యవస్థలను గ్రహించే దిశగా ముందుకెళ్తామన్నారు. ఈ ఒప్పందం తో జాతీయ, అంతర్జాతీయ విద్యాసంస్థ లు, పరిశ్రమలకు ప్రయోజనకర పురోగతి ఉం టుందన్నారు. కార్యక్రమంలో టిహాన్-ఐఐటీహెచ్ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రొఫెసర్ రాజలక్ష్మి, జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతు భరోసా వేయాలని మంత్రిని కోరిన 'కాట'



మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న కాట శ్రీనివాస్‌గౌడ్ బృందం

పటాన్‌చెరు రూరల్, జూన్ 19 : 'నమస్తే తెలంగాణ'లో వచ్చిన కథనంతో రైతుల్లో అగ్రహావేశాలు వెల్లువెత్తుతున్న సందర్భంలో కాంగ్రెస్ నాయకులు ఆ మంటలను తగ్గించే పనిలో పడ్డారు. రైతుల నుంచి నిరసనలు తప్పవని గ్రహించిన కాంగ్రెస్ నేతలు ఉరుకులు పరుగులతో రైతు భరోసా జమ సమస్యను భూజాన వేసుకుని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును కలిసి వినతి పత్రం అందజేశారు. గురువారం మంత్రి తుమ్మల కార్యాలయంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ పలువురు నాయకులతో మంత్రిని కలిశారు. తు మ్మల నాగేశ్వర్‌రావుకు పటాన్‌చెరు డివిజన్‌లో 27,120 మంది రైతులకు రైతు భరోసా పడలేదని తెలిపారు. రూ. 12కోట్ల 99లక్షలు రైతుల అకౌంట్లలో పడాల్సి ఉండగా ప్రభుత్వం విడుదల చేయలేదని వివరించారు. రైతు భరోసా జమకాకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మంత్రి తుమ్మల సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# బెస్ట్ అవేలబుల్ స్కూల్ వద్ద తల్లిదండ్రుల నిరసన




స్కూల్ ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

సంగారెడ్డి కలెక్టరేట్, జూన్ 19 : రెండేండ్లుగా బకాయి ఫీజులు చెల్లించకపోవడంతో బెస్ట్ అవేలబుల్ స్కూల్ పాఠశాలకు తమ పిల్లలను రావద్దంటున్నారని విద్యార్థులు తల్లిదండ్రులు గురువారం నిరసన బాట పట్టారు. జిల్లా కేంద్రంలోని సెయింట్ జోసెఫ్ పాఠశాల (బెస్ట్ అవేలబుల్ స్కూల్) వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం సాంఘీక సంక్షేమ శాఖ ఈడీ అఖిలేశ్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2023-24, 2024-25 విద్యా సంవత్సరాలకు సంబంధించిన ఫీజులు బకాయి పడడంతో యాజమాన్యాలు తమ పిల్లలను పాఠశాలకు రావద్దని చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలు ప్రారంభమై వారం రోజులు గడిచినా తమ పిల్లలు పాఠశాలకు వెళ్లకపోవడంతో ఆందోళన వ్యక్తం చేశారు. బంజార సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు జైపాల్ నాయక్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సోయాబీన్ విత్తనాలను వినియోగించుకోవాలి

కోహీర్, జూన్ 19 : ఉచితంగా అందిస్తున్న సోయాబీన్ విత్తనాలతో రైతులు అభివృద్ధి చెందాలని ఏడీఏ భిక్షపతి రైతులకు సూచించారు. గురువారం మండలంలోని మద్రి, గురుజువాడ, గొటిగార్‌పల్లి, దిగ్వాల్ గ్రామాల రైతులకు నారింజ రైతు మిత్ర సంస్థ ఆధ్వర్యంలో పీవీఆర్ గార్డెన్స్‌లో ఉచితంగా సోయాబీన్ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ ఉచితంగా విత్తనాలను పొందిన రైతుల నుంచి పండిన సోయా ధాన్యం కూడా కొనుగోలు చేసే అవకాశం ఉందని వెల్లడించారు. విత్తన శుద్ధి నిర్వహించిన తర్వాతనే పొలంలో నాటాలని సూచించారు. సంస్థ ఆధ్వర్యంలో నాలుగు గ్రామాల రైతులకు ఉచితంగా విత్తనాలను అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, సంస్థ డైరెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, ఏవో నవీన్ కుమార్, శేఖర్ పాటిల్, రామలింగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, హన్మంతరావు పాటిల్, నర్సింహారెడ్డి, ఏఈవోలు సంధ్య, స్వాతిరెడ్డి, ప్రదీప్ కుమార్, చరణ్ పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పరామర్శ



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్, జూన్ 19 : మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి గురువారం పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. నారాయణఖేడ్ పట్టణానికి చెందిన షేక్ మహమూద్, సాయిలు ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మనూరు మండలం ఎల్గోయి గ్రా మానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు రాంజీ వెంకట్‌రావు రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో ఆయనను, బీఆర్ఎస్ నేత వీరారెడ్డి అనారోగ్యంతో బాధ పడుతున్న విషయం తెలుసుకొని ఆయనను పరామర్శించారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత :** మండల కేంద్రమైన మనూరుకు చెందిన రుతుకు, నాగల్‌గిద్ద మండలం శ్యామతండాకు చెందిన జాదవ్ అంజీబాయికి మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. పేదలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో భరోసానిస్తుందని తెలిపారు.

# వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే తనయుడు



వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తయయుడు, చింతా సాయినాథ్

కొండాపూర్, జూన్ 19 : మండల పరిధిలోని అనంతసాగర్ శ్రీసత్య వేడుక గార్డెన్‌లో గురువారం సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తనయుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతా సాయినాథ్ వివాహ వేడుకల్లో పాల్గొని నవ వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మండలాధ్యక్షుడు మ్యాకం విఠల్, నాయకులు పాండురంగం, మల్లాగౌడ్, ప్రేమనందం, అమీకొద్దీన్, రామచంద్రయ్య, గోవర్ధన్‌రెడ్డి, ఇంద్రారెడ్డి, రామాగౌడ్, వహీద్, ప్రకాశం తదితరులు ఉన్నారు.

# ఎల్లో జట్టు ఘన విజయం

సంగారెడ్డి కలెక్టరేట్, జూన్ 19 : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లాలోని గ్రామీణ క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు నిర్వహిస్తున్న అండర్-19 ఇంట్రా డిస్ట్రిక్ట్ లీగ్ మ్యాచ్‌లో భాగంగా గురువారం జరిగిన మ్యాచ్‌లో సంగారెడ్డి ఎల్లో జట్టు ఘన విజ యం సాధించింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా విగ్నేశ్ నిలిచాడు. ఈ పోటీలను ఉమ్మడి మెదక్ జిల్లా కార్యదర్శి రాజేందర్‌రెడ్డి పర్యవేక్షించారు.

# దివ్యాంగులకు సంక్షేమ ఫలాలు అందించాలి



సదస్సులో మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జడ్జి సౌజన్య

సంగారెడ్డి కలెక్టరేట్, జూన్ 19 : దివ్యాంగులకు సంక్షేమ ఫలాలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జడ్జి సౌజన్య పేర్కొన్నారు. గురువారం స్థానిక బైపాస్ రోడ్డులోని పాత డీఆర్డీఏ కార్యాలయంలో నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సుకు జడ్జి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అర్హత గల దివ్యాంగులకు ఖచ్చితంగా ప్రభుత్వం నుంచి సదరన్ సర్టిఫికెట్లను అందించాలన్నారు. ఈ సదస్సులో దివ్యాంగులు పాల్గొన్నారు.

# వృక్షసంపదను పెంపొందించాలి

## కలెక్టర్ ప్రావీణ్య



రైతులకు అవగాహన కల్పిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

నిజాంపేట్,జూన్19 : వృక్షసంపదను పెంపొందించాలని సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. గురువారం మండల కేంద్రమైన నిజాంపేట్‌లోని ప్రభుత్వ దవాఖాన, ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీచేశారు. అనంతరం నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డితో కలిసి ప్రభుత్వ దవాఖాన ఆవరణలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవర్షాకాలం సీజన్‌లో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని సూచించారు. ఆర్డీవో అశోక్ చక్రవర్తి, మండల తహసీల్దార్ నాగజ్యోతి, ఆర్ఐ జాన్సన్,ఎంపీడీవో సంగ్రామ్, గ్రామ కార్యదర్శి లక్ష్మణ్, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ నరేందర్, నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**ఫుడ్ ఫెస్టివల్‌ను సందర్శించిన కలెక్టర్**

సంగారెడ్డి కలెక్టరేట్, జూన్ 19 : జిల్లా కేంద్రంలోని గురువారం సంతలో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్‌ను కలెక్టర్ ప్రావీణ్య సందర్శించారు. వంద రోజుల కార్యాచరణలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్‌ను 18వ రోజు గురువారం అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌తో కలిసి కలెక్టర్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యులు, స్ట్రీట్ వెండర్స్ ప్రదర్శన, అమ్మకానికి ఉంచిన ఆహార పదార్థాలను చూసి అభినందించారు. అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, మెప్మా పీడీ గీత, మున్సిపల్ అధికారులు, స్వయం సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

**భూభారతిపై అవగాహన సదస్సు లో పాల్గొన్న కలెక్టర్**

నిజాంపేట్, జూన్ 19 : భూ భారతి అవగాహన సదస్సులో భాగంగా భూమి హక్కుల రికార్డు 2025, ఇందిరమ్మ ఇడ్ల నిర్మాణ భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ ప్రావీణ్య, సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ మండల పరిధిలోని రాంరెడ్డిపేట్‌లో రెవెన్యూ భూభారతి అవగాహన సదస్సులో భాగంగా కలెక్టర్ హాజరై మాట్లాడారు. ఇది వరకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగినా పరిష్కరం కానిది ఇప్పుడు తహసీల్దార్, ఆర్డీవో పరిధిలోనే తొంభై శాతం భూభారతి అవగాహన సదస్సు ద్వారా పరిష్కరమవుతాయన్నారు. అనంతరం గ్రామానికి చెదిన తుమ్మల లక్ష్మీకి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా, ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు. గ్రామంలోని రేషన్ దుకాణ రీకార్డులు పరిశీలించి, లబ్ధిదారుల ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. నారాయణఖేడ్ నియెజక వర్గ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, రెవెన్యూ అధికారులు, నాయకులు, ప్రజలు రైతులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు రోడ్డు పనులు ప్రారంభం

## హర్షం వ్యక్తం చేసిన వడ్డీ గ్రామస్తులు



వడ్డీ గ్రామం నుంచి డప్పుర్ వరకు చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనులు

జహీరాబాద్, జూన్ 19 : న్యాల్‌కల్ మండలంలోని వడ్డీ గ్రామం మీదుగా డప్పూర్‌కు వెళ్లే రోడ్డు పనులను ప్రారంభించేందుకు గ్రామస్తులు పోరాటం చేసి సాధించుకున్నారు. స్థానిక గ్రామం నుంచి డప్పూర్‌కు వెళ్లే రోడ్డు పూర్తిగా కంకర తెలి అధ్వాన్నంగా మారడంతో రాకపోకలు సాగించేందుకు నరకయాతన పడేవారు. గ్రామస్తులు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే రోడ్డు దుస్థితి గురించి అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం దృష్టికీ తీసుకెళ్లగా, ఎంఆర్ఆర్ ఫండ్ కింద రూ. 96 లక్షల నిధులను మంజూరు చేయించారు. అప్పట్లో వరుసగా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు రావడంతో పాటు ఎన్నికల కోడ్ వల్ల పనులు ప్రారంభించలేదు. అ తర్వాత కూడా రోడ్డు పనులు ప్రారంభించకోవడంతో గ్రామస్తులు, యువకులు కలిసి ధర్నాలు, రాస్తారోకో, నిరహార దీక్షలు చేపట్టారు. రోడ్డు పనులు ప్రారంభించేలా సంబంధిత జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సంబంధిత జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఇటీవల కాంట్రాక్టర్ రోడ్డు పనులను ప్రారంభించారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# రైతు భరోసా నిధులు విడుదల చేయాలి



నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు

జిన్నారం, జూన్ 19 : మండలానికి రైతు భరోసా నిధులు విడుదల చేయకపోవడంతో జిన్నారం మండల బీఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. యువజన విభాగం అధ్యక్షుడు ఆది రామకృష్ణ యువకులతో కలిసి గ్రామ శివారులోని వ్యవసాయ క్షేత్రాల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వినూత్న నిరసన వ్యక్తం చేశారు. రైతుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న వైఖరిపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసనలు ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులే తగిన బుద్ధి చెబుతారని విమర్శించారు. యువజన నాయకులు కృష్ణ, కుమార్ యాదవ్, శ్రీనివాస్, బాలేశ్, నర్సింగరావు, రాహుల్, గణేశ్, కుమార్, ప్రసాద్, ప్రవీణ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం

జిన్నారం, జూన్ 19 : బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఓల్డ్ విలేజ్ హనుమాన్ టెంపుల్ వద్ద నివసించే బీహార్ రాష్ట్రానికి చెందిన రామ్ బర్సాత్ సింగ్ (56) గురువారం మృతి చెందాడు. పదేండ్ల కింద బొల్లారానికి వలస వచ్చిన రామ్ బర్సాత్ సింగ్ పారిశ్రామిక వాడలోని ఓ పరిశ్రమలో పని చేస్తూ ప్రమాదవశాత్తు కాలు పోగొట్టుకున్నాడు. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న సంఘ సేవకులు ఆనంద్ కృష్ణారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియలకు రూ. 10 వేల ఆర్థిక సాయాన్ని కుటుంబీకులకు అందజేశారు.

# ఈద్గా స్థలంలో మట్టి తవ్వకాలు ఆపాలి

కంది, జూన్ 19 : కంది మండలం మామిడిపల్లి గ్రామంలోని ఈద్గా స్థలంలో మట్టి తవ్వకాలు ఆపాలని డిమాండ్ చేస్తూ ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం తహసీల్ వద్ద నిరసన తెలిపారు. అనంతరం సొసైటీ నాయకులు తహసీల్దార్ రవి కుమార్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు మహ్మద్ గౌస్ మాట్లాడుతూ కొనసాగుతున్న జాతీయ రహదారి పనుల్లో భాగంగా మామిడిపల్లి శివారులోని కొత్తకుంట్ల ఈద్గా స్థలంలో గుంతలు తవ్వి మట్టిని తీసుకెళ్తున్నారని వెంటనే ఈ తవ్వకాలను నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సభ్యులు చాంద్‌పా షా, రఫీ, మౌలాన, అన్వర్, నవాజ్, మ హబూబ్ పాషా, ఫరీద్, వాజీద్, అఫ్జల్ పాల్గొన్నారు.

# ప్రతి పల్లె శుభ్రంగా ఉంచాలి

వట్‌పల్లి, జూన్ 19 : మండల పరిధిలోని ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉంచాలని డివిజనల్ పంచాయితీ అధికారి సునీత కార్యదర్శులకు సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని డివిజినల్ పంచాయితీ అధికారి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ గ్రామాల్లో శానిటైజేషన్ పనుల్లో నిర్లక్ష్యం వహించరాదని, డ్రైనేజీలు, చెత్త సేకరణ, పిచ్చి మొక్కల తొలిగింపు వంటి పనుల్లో నిర్లక్ష్యం వహించొద్దని కార్యదర్శులకు హె చ్చరించారు. నూతన ఇంటి నిర్మాణానికి అవసరమైన వారికి ఇబ్బందులకు గురిచేయకుండా అనుమతులు ఇవ్వాలని సూచించారు. వర్షాకాలంలో నీరు నిల్వండే ప్రదేశాలను గమనించి నీటి నిల్వలను అరికట్టాలన్నారు. గ్రామాల్లో డెంగీ, విషజ్వరాలు రాకుండా ముందు జాగ్రతలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో నసిరొద్దీన్, కార్యదర్శులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలి

జిన్నారం, జూన్ 19 : జూలై 9న దేశవ్యాప్తంగా జరగనున్న సమ్మెను కార్మిక కర్షక వర్గాలు జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని కాజీపల్లి పారిశ్రామిక వాడలోని టీఐడీసీ పరిశ్రమలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్మిక సంఘాలు గ్రామీణ బంద్‌కు పిలుపునిచ్చాయని సమ్మెలో పాల్గొనాలని కోరారు. నాయకులు భాస్కర్ రెడ్డి, చంద్రశేఖర్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎండు గంజాయి పట్టివేత

మునిపల్లి, జూన్ 19 : గుట్టుచప్పుడు కాకుండా ద్విచక్ర వాహనంపై తరలిస్తున్న 450 గ్రాముల ఎండు గంజాయితో పాటు ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్న సంఘటన మండలంలోని కంకోల్ టోల్‌ప్లాజా వద్ద గురువారం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ సీఐ శంకర్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరుకు చెందిన కంచె రాకేశ్ స్కూటీపై అక్రమంగా ఎండు గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని (450)గ్రాముల ఎండు గంజాయితో పాటు, ఒక స్కూటీ, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు ఉన్నారు.

# వశిష్ట శ్రీచైతన్య స్కూల్‌లో అక్రమ అడ్మిషన్లు

పటాన్‌చెరు రూరల్, జూన్ 19 : రుద్రారంలో ఏర్పాటైన వశిష్ట శ్రీచైతన్య స్కూల్‌లో అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు న్యాయం చేయాలని సీపీఎం పటాన్‌చెరు ఏరియా కమిటీ కార్యదర్శి బీ. నాగేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. గురువారం పటాన్‌చెరు మండలం రుద్రారంలో నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ 2026 సంవత్సరానికి ఎలాంటి అనుమతులు లేకుండానే వశిష్ట శ్రీచైతన్య స్కూల్ వారు విద్యార్థులకు అడ్మిషన్లు ఇస్తున్నారన్నారు. ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు. పాఠశాలపై సమగ్ర విచారణ జరుగాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

# సమస్యలను పరిష్కరిస్తాం

## అదనపు కలెక్టర్ చంద్రశేఖర్



మొక్క నాటి నీళ్లు పోస్తున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

రామచంద్రాపురం, జూన్ 19 : కొల్లూర్ 2బీహెచ్‌కే సముదాయంలో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి పనులపై అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తెల్లాపూర్ మున్సిపాల్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముందుగా తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో కమిషనర్ సంగారెడ్డితో కలిసి మొక్కలు నాటారు. అనంతరం మున్సిపల్, రెవెన్యూ, విద్యాశాఖ, విద్యుత్ తదితర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలల తరగతి గదులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల నమోదు, టాయిలెట్స్ తదితర వసతులపై డీఈవో వెంకటేశ్వర్లుతో చర్చించి మిగిలిపోయిన పనులను వెంటనే పూర్తి చేయించాలని ఆదేశించారు. గ్రామాల్లో వైకుంఠధామాలు ఏర్పాటుకు స్థల సేకరణ చేసి వెంటనే ప్రతిపాదనలు తయారుచేసి పంపినట్లయితే మున్సిపల్ అధికారులు పనులు ప్రారంభిస్తారని తహసీల్దార్ సంగ్రామ్‌రెడ్డికి సూచించా రు. డిగ్నిటీ హౌసెస్ అసోసియేషన్లు, కమిటీలు త్వరగా పూర్తి చేయాలని, అదేవిధంగా స్ట్రీట్ లైట్స్, స్టాప్‌బోర్డ్స్, స్పీడ్ బ్రేకర్లను రేడియల్ రోడ్లలో ఏర్పాటు చేయాలని, డ్రైనేజీ మరమ్మతులు ఏమైనా ఉంటే వెంటనే పూర్తి చేయించాలని కమిషనర్ సంగారెడ్డిని ఆదేశించారు. 2బీహెచ్‌కే సముదాయంలో టైంలైన్ ప్రకారం అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అన్ని శాఖల అధికారులకు ఆదేశాలిచ్చారు. డీఈవో వెంకటేశ్వర్లు, సీడీపీవో జయరాం, డీఈఈ సత్యనారాయణ, ఈఈ రమేశ్, తహసీల్దార్ సంగ్రామ్‌రెడ్డి, ఆర్ఐ శ్రీకాంత్, సర్వేయర్ రాంభద్రం, ఎంఈవో పీపీ రాథోడ్, ఏఈ మౌనిక, మెడికల్ అధికారి డాక్టర్ సాయి నిఖిలేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# నాసిరకం ఎరువులు, మందులు అమ్మితే కఠిన చర్యలు



రికార్డులను పరిశీలిస్తున్న మండల వ్యవసాయాధికారి లావణ్య

జహీరాబాద్, జూన్ 19 : జహీరాబాద్ పట్టణంలోని గ్రోమోర్ ఎరువులు, విత్తనాల దుకాణాన్ని గురువారం మండల వ్యవసాయాధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక దుకాణంలో విక్రయిస్తున్న ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులకు సంబంధించిన స్టాక్ రికార్డులు, నిల్వలను మండల వ్యవసాయాధికారి లావణ్య పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు, విత్తనాలు, మందులను రైతులకు విక్రయించాలన్నారు. వాటికి సంబంధించిన ఇన్వాయిజ్, సోర్స్ ఆఫ్ సర్టిఫికెట్లు తప్పని సరిగా ఉండాలన్నారు. నాసిరకం ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులను అమ్మితే కఠినే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆమె వెంట మండల వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు ఉన్నారు.

# రక్తదానం మహాదానం



జహీరాబాద్ ఎస్‌బీఐ బ్యాంకులో రక్తదానం చేస్తున్న బ్యాంక్ అధికారులు, ఖాతాదారులు

జహీరాబాద్, జూన్ 19 : రక్తదానం మహాదానమని జహీరాబాద్ పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంచ్ మేనేజర్ సంగీత అన్నారు. గురువారం స్థానిక బ్యాంకు 70 వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని బ్యాంకు ఆవరణలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులు, సిబ్బంది, ఖాతాదారులు రక్తదానం చేశారు. వారికి వైద్యాధికారులు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ సునీత, ఖయిరాథ్, వైద్యాధికారులు మనోజ్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలపై ఆసక్తి చూపాలి




పైడిగుమ్మల్ పాఠశాల్లో క్రీడలను ప్రారంభిస్తున్న ఎంఈవో

కోహీర్, జూన్19 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి చూపాలని ఎంఈవో జాకీర్ హుస్సేన్ అన్నారు. గురువారం మండలంలోని పైడిగుమ్మల్‌లో బడిబాట ముగింపు కార్యక్రమంలో భాగంగా క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థులు బలంగా, ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగుతారన్నారు. అనంతరం క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులను అందజేశారు.

# గాడియం స్కూల్‌లో మాక్‌డ్రిల్

రామచంద్రాపురం, జూన్ 19 : తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వెలిమెల గ్రామంలో ఉన్న గాడియం ఇంటర్నేషనల్ స్కూల్‌లో గురువారం బాంబు బ్లాస్ట్, ఫైర్ యాక్సిడెంట్లపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు గాడియం స్కూల్ మేనేజ్‌మెంట్ సహకారంతో పోలీస్, ఫైర్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది సంయుక్తంగా మాక్ డ్రిల్ నిర్వహించారు. స్కూల్‌లో బాంబు బ్లాస్ట్, ఫైర్ యాక్సిడెంట్లపై మాక్ డ్రిల్ నిర్వహించగా, స్కూల్‌కి బాంబు బెదిరింపు అంటూ సోషల్ మీడియాలో వార్తలు రావడంతో స్కూల్ మేనేజ్‌మెంట్‌ని 'నమస్తేతెలంగాణ' వివరణ కోరింది. బాంబ్ బ్లాస్ట్, ఫైర్ యాక్సిడెంట్‌లపై విద్యార్థులకు, సిబ్బందికి అవగాహన కల్పించేందుకు మాక్ డ్రిల్ నిర్వహించామని తెలిపారు.

# రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న జాతీయ మానవ హక్కుల సంఘం నాయకులు

జహీరాబాద్, జూన్ 19 : రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల సంఘం మండలాధ్యక్షుడు రాజనర్సింహ కోరారు. గురువారం మండల కేంద్రమైన న్యాల్‌కల్ తహసీల్‌లో తహసీల్దార్ ప్రభులకు వినతి పత్రాన్ని అందజేశారు. భూ భారతి చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకునే రైతులకు ఫౌతి వెంటనే చేసేలా చూడాలన్నారు. నిమ్జ్ ప్రాజెక్టులో సారవంతమైన భూములను కో ల్పోతున్న బాధిత రైతులకు న్యాయం చేయాలన్నారు. ఉన్నత చదువుల కోసం కుల, ఆదాయం, నివాస ధ్రువీకరణ పత్రాలను వెంటనే జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో తహసీల్దార్‌ను కోరారు. జాతీయ మానవ హక్కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

# 108 మందికి ఉచిత కంటి పరీక్షలు

నారాయణఖేడ్, జూన్ 19 : శ్రీసత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం నారాయణఖేడ్‌లోని సత్యసాయి సేవా నిలయంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ, హైదరాబాద్‌లోని నానక్‌రామ్‌గూడ శంకర్ కంటి దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 108 మందికి పరీక్షలు నిర్వహించగా, ఇందులో భాగంగా 55 మందికి శస్త్ర చికిత్స చేయాలని గుర్తించి వారిని నానక్‌రామ్‌గూడ శంకర్ కంటి దవాఖానకు తరలించినట్లు శ్రీసత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు శంకరప్ప తెలిపారు. శ్రీసత్యసాయి సేవా సమితి బాధ్యులు హన్మారెడ్డి, విఠల్, వివేకానంద్, రాంచందర్, రాజ్‌కుమార్, విజయలక్ష్మి, హారిక, వైద్యులు పాల్గొన్నారు.

# స్కూల్ బ్యాగులు పంపిణీ



విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేస్తున్న కమిటీ అధ్యక్షుడు బచ్చు శత్రుఘ్న

సదాశివపేట, జూన్ 19 : సరస్వతీ శిశు మందిర్ విద్యార్థులకు గురువారం మండల పరిధిలోని వెంకటాపూర్ శివారులో వేంకటేశ్వర ఆలయ కమిటీ అధ్యక్షుడు బచ్చు శత్రుఘ్న స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. పాఠశాల అధ్యక్షుడు నిజాంపూర్ అశోక్, కార్యదర్శి లక్ష్మణ్, కోశాధికారి శరత్ చంద్ర, సహాయ కార్యదర్శి పురం రజిని, ప్రధానోపాధ్యాయుడు తమ్మలి సంగమేశ్వర్, మాతాజీ పాల్గొన్నారు.

# విలేకరికి మాతృవియోగం

జిన్నారం, జూన్ 19 : గుమ్మడిదల మండలం 'నమస్తే తెలంగాణ విలేకరి' మంగలి యాదగిరి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. యాదగిరి మాతృమూర్తి మంగలి లక్ష్మి (78) గురువారం ఉదయం గుండెపోటుతో మృతిచెందింది. దీంతో ఊట్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పలువురు నేతలు పరామర్శించి, సంతాపాన్ని వ్యక్తం చేశారు. సాయంత్రం స్వగ్రామంలోనే ఆమె అంత్యక్రియలను పూర్తి చేశారు.

# గుండె పోటుతో ఉపాధ్యాయుడి మృతి

కొండాపూర్, జూన్19 : మండల పరిధిలోని మారేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు మధుసూదన్ (51) గురువారం గుండె పోటుతో మృతిచెందాడు. మండలంలోని కలబ్‌గూర్ గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు మధుసూదన్ 2019 నుచి మారేపల్లి ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. గురువారం మధ్యాహ్నం ఒక్కసారిగా గుండె పోటుతో పాఠశాలలోనే నేలకొరిగారు. వెంటనే సహచర ఉపాధ్యాయులు సంగారెడ్డిలోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఉపాధ్యాయుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. కుటుంబంలో తీవ్రవిషాదం చోటు చేసుకుంది.

# రైలు ఢీకొని రైతు మృతి

జహీరాబాద్, జూన్ 19 : పొలానికి వెళ్లేందుకు రైలు పట్టాలను దాటుతుండగా రైలు ఢీకొని రైతు మృతి చెందిన సంఘటన జహీరాబాద్ మండలంలోని తుంకుంట గ్రామ శివారులో గురువారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. వికారాబాద్ రైల్వే పోలీసులు కథనం ప్రకారం.. స్థానిక గ్రామానికి చెందిన మంగలి చంద్రన్న (51) రైతు పొలానికి వెళ్లేందుకు పట్టాలు దాటుతుండగా, బీదర్ నుంచి యశ్వంత్‌పూర్‌కు వెళ్తున్న రైలు ఢీకొట్టింది. ప్రమాదాన్ని గుర్తించిన గ్రామస్తులు వెంటనే జహీరాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యాధికారులు ధ్రువీకరించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# భూ భారతిలో 130 దరఖాస్తులు

మనూరు, జూన్ 19 : భూ భారతిలో 130 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ విష్ణు సాగర్ అన్నారు. మనూరు మండలం తహసీల్‌లో పలు సమస్యలపై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వచ్చిన దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు చేసిన తర్వాత దశలవారీగా సమస్యల పరిష్కారం చేయనున్నట్లు వెల్లడించారు.

PUBLIC NOTICE

This is to inform to the General public at large that my client Sri Papagari Sangareddy, S/o. Papagari Hanmanth Reddy, R/o. H.No. 127, (5-33), Site-1, APHB, Bank Colony, near bypass road, Pothireddypally, Sangareddy town and District, is absolute owner and possessor of Flat No. 103/B/1, in Block No. 1, admeasuring 21.50 Sq.yards of 17.98 Sq.Meters out of 865.97 Sq.Yards, in Sy.No. 50, situated at Janapriya Apartments, in Miyapur, Serilingampally Mandal and Municipality, Rangareddy District, my client purchased the flat from its real owner under a registered Sale Deed No. 11279/1992, dt:19-11-1992, registered with the DRO Rangareddy, and he is possession of the above flat from the date of purchase. My client lost his original document i.e. registered sale deed document No. 11279/1992, on 9-2-2025 while he is going in a auto rickshaw near Government hospital area Sangareddy, he made possible efforts to trace the said document but he unable to trace the document. My client here by request any person who found above said document to return to him or under signed, if any person claiming any right or interest over the above said property may raise objections or contact me within 7 days of publication of this notice, no claims will be entertained after this period.

**Sd/- K.VIJAY KUMAR, Advocate Sangareddy, Cell No. 9440398966.**